క్లుప్తంగా

దోమల నివారణకు చర్యలు



బొమ్మికలో దోమల నివారణ మందు స్ప్రే చేస్తున్న సిబ్బంది

బూర్జ: మండలంలోని పెద్దపేట పంచాయతీ బొమ్మిక, ఏపీపేట పంచాయతీ అనంతగిరిపేటలో బూర్జ పీహెచ్‌సీ వైద్యుడు జి.రాజశేఖర్ ఆధ్వర్యంలో దోమల నివారణ మందు స్ప్రే చేశారు. ఈ గ్రామాల్లో వైద్య సిబ్బంది బుధవారం పర్యటించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్వైజర్ టి.తేజారావు, ఏఎన్ఎం రమణమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ పి.శ్రావ్య, తదితరులు పాల్గొన్నారు.

15న నీలమణిదుర్గ ఘటాల ఉత్సవం



నీలమణిదుర్గ అమ్మవారు

పాతపట్నం: ఈ నెల 15వ తేదీన మండల కేంద్రంలో ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణి దుర్గ ఘటాల (ఆవేటి) ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ టి.వాసుదేవరావు బుధవారం తెలిపారు. వారాల రోజును అమ్మవారిని అన్ని వీధుల్లోనూ ఊరేగించడం ఆనవాయితీ. కుటుంబంలో ఉన్న ఆడ పిల్లలు ఎక్కడ ఉన్నా ఈ ఘటాల వారాలకు వచ్చి అమ్మవారికి ముర్రాటాలు సమర్పిస్తారు. గజనెయ్యి ముద్ద, ఘటాలతో సందడి చేస్తారు. ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరిస్తారు. ఈ ఘటాల వారాలకు సీఐ వి.రామారావు ఆధ్వర్యంలో పాతపట్నం, మెళియాపుట్టి పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని ఈఓ తెలిపారు.

రూ.24 వేల ఆర్థికసాయం



ఆర్థికసాయాన్ని అందజేస్తున్న స్నేహితులు

సరుబుజ్జిలి: మండలంలోని కొత్తకోట పంచాయతీ పరిధిలోని నక్కలపేట గ్రామానికి చెందిన తమ్మినేని చంద్రశేఖర్ ఇటీవల మృతిచెందారు. కొత్తకోట హైస్కూల్‌లో 1993–94లో పదో తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు మృతిని భార్యకు బుధవారం రూ.24 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆపదలో ఉన్నవారికి దాతలు ఆదుకోవాలని పూర్వ విద్యార్థులు కోరారు.

నీట్ ర్యాంకర్లకు అభినందన



నీట్ ర్యాంకర్లను అభినందిస్తున్న రామరాజు, తదితరులు

కొత్తూరు: ఇటీవల విడుదల చేసిన నీట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన కొత్తూరు విద్యార్థులు లోతుగెడ్డ తన్మయి, శివ్వాల తనూషతోపాటు తల్లిదండ్రులను రామరాజు చారటబుల్ ట్రస్టు తరఫున బుధవారం కొత్తూరులో అభినందించారు. కొత్తూరు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ ధర్మాన కిశోర్, రిటైర్డ్ హెచ్ఎం, సామాజికవేత్త ఎద్దు గోపాలదాసునాయుడు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ట్రస్టు చైర్మన్ రామరాజు, కనపాకల నారాయణరావు, మాజీ సర్పంచ్ లోతుగెడ్డ రామచంద్రనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీ సమావేశాలు నిర్వహించాలి



ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

నరసన్నపేట: ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ (ఎంపీటీ) సమావేశాలు బాధ్యతగా నిర్వహించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఈఆర్ఓ జి.జయదేవి అన్నారు. నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను బుధవారం ఎంఈఓ శాంతారావు, ఏపీఓ యుగంధర్‌తో కలిసి పరిశీలించారు. తల్లిదండ్రులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించాలన్నారు.

చంద్రబాబుది దగాకోరు పాలన

- కూటమి ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలంతా మోసపోయారు
- ప్రభుత్వ వైఫల్యాలు, మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం..
- ఆమదాలవలసలో 'బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ సభలో నాయకులు



మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, చిత్రంలో కుంభా రవిబాబు, చింతాడ రవికుమార్

ఆమదాలవలస: సీఎం చంద్రబాబు పాసలలో రాష్ట్ర ప్రజలంతా మోసపోయారని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆమదాలవలస మండలంలోని రావికంటిపేట సమీపంలో గల శ్రీనివాస కల్యాణ మండపం ఆవరణలో ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజమేనన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ రెచ్చిపోతున్న కూటమి నాయకులు, కార్యకర్తలకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కూటమి ఏడాది పాలనలో చేసే మోసాలు ప్రజలకు తెలియజేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఆమదాలవసలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కూటమి నాయకుల అబద్ధపు హామీలను బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల కష్టాలను తెలుసుకోవడానికి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెళ్తే.. ఈ ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకోవడం తగదన్నారు. పట్టువీడని విక్రమార్కుడిలా జగనన్న రైతులను కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారన్నారు. జిల్లాలో పార్టీ పటిష్టతకు సమష్టిగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస, సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ జెడ్పీటీసీలు బెండి గోవిందరావు, సురవరపు నాగేశ్వరరావు, లోలుగు కాంతారావు, పార్టీ నాయకుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, ఆమదాలవలస పట్టణ అధ్యక్షుడు పొడుగు శ్రీనివాసరావు, బూర్జ, సరుబుజ్జిలి, పొందూరు మండల అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, బెవర మల్లేశ్వరరావు, కొంచాడ రమణమూర్తి, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, బొడ్డేపల్లి పద్మజ, చిగురుపల్లి ధనలక్ష్మి, లావేటి అనిల్‌కుమార్, సూర్యారావు, శివానందబాబు, చింతాడ సత్యప్రసాద్, కొప్పల ఈశ్వరరావు, పొన్నాడ చిన్నారావు, బొడ్డేపల్లి విశ్వేశ్వరరావు, ముత్తా విజయ్‌కుమార్, సువ్వారి నేతాజీ, అత్తులూరి రవికాంత్, ఇసా వెంకటరమణ, లోలుగు శ్రీరాములు నాయుడు, గురుగుబెల్లి శేఖర్, దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి అజంతాకుమారి, సురేష్‌దొర, అనకాపల్లి గోవిందరావు, మామిడి కిరణ్‌కుమార్, సవలాపురపు అశోక్‌కుమార్, మోండేటి కూర్మారావు, కూన రామకృష్ణ, గుమ్మడి రాంబాబు, గంట్యాడ రమేష్, అల్లాడ విజయ్‌కుమార్, మూడడ్ల రమణ, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కార్యవర్గ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులపై రెడ్ బుక్ రాజ్యాంగమా...



ప్రశ్నించే గొంతులపై రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం చంద్రబాబుకు తగదని పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకుడు కుంభా రవిబాబు అన్నారు. ప్రజలు దీన్ని గమనిస్తున్నారన్నారు. 2024 ఎన్నికల ముందు చంద్రబాబు రాష్ట్రమంతా ఇంటింటికీ ప్రమాణ పత్రాలను ప్రజాగళం పేరుతో అందించారన్నారు. సంక్షేమ పథకల్లో ఒక్కటి కూడా ప్రజలకు అందలేదన్నారు. అడిగేవాళ్లకు నాలుక మందమా అని ముఖ్యమంత్రే స్వయంగా ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 143 హామీతోపాటు, మరో 6 హామీలు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.



సమావేశంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు, అభిమానులు

మోసం చంద్రబాబు నైజం..



ప్రజలను మోసం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధహస్తుడని ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. 14 ఏళ్ల ఆయన అనుభవమంతా ప్రజల సొత్తు దోచుకొని రియల్ ఎస్టేట్ చేయడమేనన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు ఇసుక, లిక్కర్, అక్రమ మైనింగ్, తదితర వ్యాపారాల్లో రోజుకు కోటి రూపాయలు అక్రమ ఆదాయం రాకపోతే.. మరుచటి రోజు అధికారులపై మండిపడుతూ రివ్యూ మీటింగ్ పెడతారన్నారు. కూన రవికుమార్ కోసం మాట్లాడేందుకు తనకు అర్హత లేదని అంటున్నారని, ఆయనకు ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించారు. కూన రవికుమార్ ఇంటర్‌లో అన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయ్యారని, ఆయన సోదరి, తమ్మినేని సీతారాం సతీమణి వాణిశ్రీ దయతో బీటెక్‌లో సీటు పొంది, ఆమె ఇచ్చిన డబ్బుతో చదివాడన్నారు. అందులో కూడా ఫెయిల్ అయ్యాడని, ఆయనకు ఉండే అర్హతలు అవేనన్నారు. లిక్కర్ షాప్‌లన్నీ ఆయనవేనని, గ్రామాల్లో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారన్నారు. బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు.

అరాచకపాలన..



రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్‌కుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం సాగిస్తున్న మోసపూరిత విధానాలను వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా ఇంటింటికీ వెళ్లి వివరిస్తాయన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందన్నారు. ఎవ్వరి బెదిరింపులు, తాటాకు చప్పుడులకు భయపడవద్దని, నాయకులంతా అండగా ఉంటామన్నారు.

సమష్టిగా పనిచేద్దాం..



ఆమదాలవలసలో పార్టీ ఎంత బలోపేతంగా ఉందో ఈ సమావేశమే చెబుతోందని పార్టీ కాపు కుల రాష్ట్ర అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్ అన్నారు. టీడీపీ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఆమదాలవలసలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసేందుకు సమష్టిగా పని చేయాలని కోరారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



పొందూరు: సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



నరసన్నపేట: ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

పొందూరు: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.అమ్మన్నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశ వ్యాప్తం సమ్మెలో భాగంగా పొందూరులో కార్మికులతో కలిసి ర్యాలీ చేపట్టారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, వీఆర్ఏలు, ఇండేన్ గ్యాస్ డెలివరీ బాయ్స్, రాజ్యలక్ష్మి పోల్స్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

హిరమండలం: మండల కేంద్రంలో సీఐటీయూ నాయకుడు పల్ల కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

బూర్జ: మండల కేంద్రంలో మండల సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం సభ్యుడు కె.అప్పలనాయుడు, సీఐటీయూ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట: నరసన్నపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ జిల్లా నాయకులు సత్యనారాయణ, ఆర్.సురేష్‌బాబు, మండల నాయకులు చలపతిరావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: సీఐటీయూ మండల శాఖ కన్వీనర్ అదపాక రాజేష్ ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన చేపట్టారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సారవకోట: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ కార్యకర్తలు ధర్నా చేశారు. ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తూరు: స్థానిక బజారు వీధి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో పలు రంగాలకు చెందిన కార్మికులు ర్యాలీ నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు.

మెళియాపుట్టి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పాతపట్నం: మండల కేంద్రంలోని కోర్టు కూడలి నుంచి రహదారి మీదుగా సీఐటీయూ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

ఆమదాలవలస: పట్టణంలోని రైల్వే స్టేషన్ జంక్షన్ ప్రధాన రహదారి నుంచి వన్ వే జంక్షన్‌లోని గాంధీ విగ్రహం వరకు కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు.


బూర్జను అభివృద్ధి చేస్తాం



శంకుస్థాపన చేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే రవికుమార్

బూర్జ: మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో కలిసి మండలంలోని కొల్లివలస కేజీబీవీలో అదనపు భవనాల నిర్మాణం కోసం రూ.2.55 కోట్ల నిధులతో బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.8.50 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ కోసం నిర్మాణ చేపట్టిన భవనాన్ని ప్రారంభించారు.

వైభవంగా గ్రామ దేవత ఉత్సవాలు



ఘటాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

కొత్తూరు: మండల కేంద్రంలోని దేవర వీధిలో గ్రామ దేవత ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఘటాలతో ప్రధాన వీధుల్లో తీరువీధి చేపట్టారు. నీలమణి అమ్మవారికి మొక్కులు చెల్లించి, చల్లదనం చేశారు. గ్రామంలో సందడి నెలకొంది.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు



గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

హిరమండలం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా 65 మంది గర్భిణులకు వైద్యాధికారి ఫారుక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు, స్కానింగ్‌లు బుధవారం నిర్వహించారు. వీరులో 18 మందిని హైరిస్క్ గర్భిణులుగా గుర్తించారు. వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గర్భిణులకు సత్య సాయి ట్రస్టు ద్వారా మధ్యాహ్న భోజనం అందించారు. వైద్యులు పడాల సాయికుమార్, భవ్య, కిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

బూర్జ: ఈ నెల 11వ తేదీన మండలంలోని మదనాపురం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు శ్రీకాకుళం విద్యుత్‌శాఖ ఈఈ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అల్లెన, లక్కుపురం, పాలవలస, పెద్దపేట, డొంకలపర్త, పనుకుపర్త, తుడ్డలి, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు.

సరుబుజ్జిలి మండలంలో..

సరుబుజ్జిలి: సరుబుజ్జిలి, రొట్టవలస ఫీడర్ల పరిధిలో శుక్రవారం చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు చేపట్టనున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొండవలస, పెద్దపాలెం, పాలవలస, రావివలస, పురుషోత్తపురం, అలమాజీపేట, వెంకటాపురం, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని ఈఈ తెలిపారు.

హిరమండలం మండలంలో..

హిరమండలం: ఈ నెల 11వ తేదీన స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల నిర్వహణ పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు విద్యుత్ శాఖ డీఈఈ జి.శంకరరావు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హిరమండలం, పాతహిరమండలం, కోరాడ, శుభలయ, నౌగూడ, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఎల్.ఎన్.పేట మండలంలో..

ఎల్.ఎన్.పేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి 11 కేవీ బొర్రంపేట ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, లైన్ల నిర్వహణ పనులు నిర్వహించనున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రావిచంద్రి, జాడిపేట, చింతలబడవంజ, పూశాం, డొంకలబడవంజ, కవిటి, బొత్తాడసింగి, సరడాం, చొర్లంగి పంచాయతీల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

నరసన్నపేటలో మండలంలో..

నరసన్నపేట: ఈ నెల 11వ తేదీన మండలంలోని దేవాది విద్యుత్ స్టేషన్ పరిధి 11 కేవీ లైన్‌లో చెట్ల కొమ్మలు తొలగించనున్నారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ ఈఈ జి.శంకరరావు బుధవారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దేవాది, కోమర్తి, మడపాం, పోతయ్యవలస, గోపాలపెంట, బుచ్చిపేట, మాకివలస, కిల్లాం రావులవలస, గుండవల్లిపేట, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పాతపట్నం మండలంలో..

పాతపట్నం: ఈ నెల 11వ తేదీన పాతపట్నం, గంగువాడ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టనున్నారు. ఈ మేరకు టెక్కలి విద్యుత్‌శాఖ ఈఈ జి.శంకరరావు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పాతపట్నం, దశరథపురం, తిడ్డిమి, సూర్యనారాయణపురం, రంకిణి, చంగుడి, సరాలి, కాపు గోపాలపురం, కొరసవాడ, బూరగాం, బొరుభద్ర, సీతారాంపల్లి, కాగువాడ, కమలమ్మకొట్టు కూడలి, బలద, గురండి, గంగువాడ, తెంబూరు, వెంకటాపురం, బడ్డుమర్రి, లాబర, సింగుపురం, పెద్దలొగిడి, చిన్నలొగిడి, పెద్దసరియాపల్లి, పెద్ద మల్లిపురం, చిన్నమల్లిపురం, కొయ్యకొండ, పెడూరు, కొంచాడపేట, దేవుదల, సన్యాసిరావుపేట, గొందిలోవ, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

కొత్తూరు మండలంలో..

కొత్తూరు: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్తూరు, మహసింగి ఫీడర్ల పరిధిలో ఉన్న విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించనున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొత్తూరు, మహసింగి, కర్లెమ్మ, పారాపురం, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని టెక్కలి ఈఈ తెలిపారు.

కనుగులవలసలో..

ఆమదాలవలస: మండలంలోని కనుగులవలసలో శుక్రవారం విద్యుత్ లైన్ల మార్పు, నిర్వహణ పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ ఈఈ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

వైఎస్సార్‌సీపీ సమావేశానికి తరలిరావాలి



మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: పాతపట్నంలోని బ్రాహ్మణ వీధి కూడలి వద్ద ఉన్న కేఎస్ఎం ప్లాజాలో గురువారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

నరసన్నపేట: ఈ నెల 11వ తేదీన స్థానిక పల్లిపేట రోడ్డులోని ఎస్ఎల్‌వీడీ కల్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నామని, దీంట్లో పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య పిలుపునిచ్చారు. నరసన్నపేటలోని పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ.. మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, జిల్లా పార్టీ పరిశీలకులు కుంభా రవిబాబు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు హాజరవుతారన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోపై చర్చ ఉంటుందన్నారు. పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీలు ఆరంగి మురళి, వాన గోపి, పార్టీ నాయకులు వెంకటరమణ, చింతు రామారావు, ముద్దాడ బైరాగినాయుడు, మొజ్జాడ శ్యామ్, దండి జయప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: మాట్లాడుతున్న ధర్మాన కృష్ణచైతన్య

విజయవంతం చేయండి..

హిరమండలం: పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో గురువారం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. పార్టీ శ్రేణులు తరలిరావాలని హిరమండలం, ఎల్.ఎన్.పేట మండలాల పార్టీ అధ్యక్షులు మీసాల వెంకటరామకష్ణ, పెనుమజ్జి విష్ణుమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం ఆయా మండల కేంద్రాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ సురేష్, ఎల్.ఎన్.పేట ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, సర్పంచ్‌లు రెడ్డి రామారావు, యోగేశ్వరరావు, ఈగల చిన్నారావు, చిరంజీవి, చిన్నయ్య, సుందరమ్మ, పి.పల్లవి, జ్యోతి, ఎల్.సుదీర్, నాయకులు కొల్ల కృష్ణ, ముగడ జనార్దనరావు, లోలుగు లక్ష్మణరావు, బి.భాస్కరావు, వంగపల్లి చిన్నారావు, సి.హెచ్.బాలకృష్ణ, ఎం.శ్రీనవాసరావు, అల్లు శంకరరావు, నక్క ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.



హిరమండలం: ఎల్.ఎన్.పేటలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ క్యూ ఆర్ కోడ్‌లను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు